06-08-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఇప్పుడు వికర్మలు చేయడం ఆపండి ఎందుకంటే ఇప్పుడు మీరు వికర్మాజీత్ శకాన్ని ప్రారంభించాలి"

ప్రశ్న:- బ్రాహ్మణ పిల్లలు ప్రతి ఒక్కరు ఏ ఒక్క విషయంలో తండ్రిని తప్పకుండా ఫాలో చేయాలి?

జవాబు:- ఏ విధముగా తండ్రి స్వయం టీచరుగా అయి మిమ్మల్ని చదివిస్తారో, అదే విధంగా ప్రతి ఒక్కరు తండ్రి సమానంగా టీచరుగా అవ్వాలి. ఏదైతే చదువుతారో, అది ఇతరులకు చదివించాలి. టీచరు యొక్క పిల్లలైన మీరు టీచర్లు, సద్గురువు యొక్క పిల్లలు సద్గురువులు కూడా. మీరు సత్యఖండాన్ని స్థాపన చేయాలి. మీరు సత్యము అనే నావపై ఉన్నారు, మీ నావ కదులుతుంది ఊగుతుంది కానీ మునగలేదు.

ఓం శాంతి. ఆత్మిక తండ్రి కూర్చొని పిల్లలతో ఆత్మిక సంభాషణ చేస్తారు. ఆత్మలను అడుగుతారు ఎందుకంటే ఇది కొత్త జ్ఞానం కదా. ఇది మనుష్యుల నుండి దేవతలుగా అయ్యేందుకు కొత్త జ్ఞానం అనగా చదువు. ఇది మీకు ఎవరు చదివిస్తారు? ఆత్మిక తండ్రి పిల్లలైన మమ్మల్ని బ్రహ్మ ద్వారా చదివిస్తారని పిల్లలకు తెలుసు. దీనిని మరిచిపోకూడదు. వారు తండ్రి, అలాగే చదివిస్తారు కనుక టీచరు కూడా అయ్యారు. మనం చదువుకునేదే కొత్త ప్రపంచం కోసము అని కూడా మీకు తెలుసు. ప్రతి ఒక్క విషయములోనూ నిశ్చయము ఉండాలి. కొత్త ప్రపంచం కోసం చదివించేవారు తండ్రే. ముఖ్యమైన విషయమే తండ్రికి సంబంధించినది. తండ్రి మనకు బ్రహ్మ ద్వారా ఈ శిక్షణను ఇస్తారు. ఎవరో ఒకరి ద్వారా అయితే ఇస్తారు కదా. భగవంతుడు బ్రహ్మ ద్వారా రాజయోగాన్ని నేర్పిస్తారు అని కూడా అంటూ ఉంటారు. బ్రహ్మ ద్వారా ఆది సనాతన దేవీ-దేవతా ధర్మాన్ని స్థాపన చేస్తారు, ఆ దేవీ-దేవతా ధర్మము ఇప్పుడు లేదు. ఇప్పుడు ఉన్నదే కలియుగము. కావున స్వర్గ స్థాపన జరుగుతుందని నిరూపించబడుతుంది. స్వర్గములో కేవలం దేవీ-దేవతా ధర్మము వారు ఉంటారు, మిగిలిన ఇన్ని ధర్మాలూ ఉండనే ఉండవు అనగా అవి వినాశనమైపోతాయి ఎందుకంటే సత్యయుగంలో ఇంకే ధర్మము లేనే లేదు. ఈ విషయాలు పిల్లలైన మీ బుద్ధిలో ఉన్నాయి, ఇప్పుడైతే అనేక ధర్మాలున్నాయి. ఇప్పుడు మళ్ళీ తండ్రి మనల్ని మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేస్తారు ఎందుకంటే ఇప్పుడు ఇది సంగమయుగము. ఇది చాలా సహజంగా అర్థం చేయించే విషయము. త్రిమూర్తి చిత్రములో కూడా బ్రహ్మ ద్వారా స్థాపన అని చూపిస్తారు. దేని స్థాపన? స్థాపన తప్పకుండా కొత్త ప్రపంచానిదే జరుగుతుంది, పాత ప్రపంచ స్థాపన అయితే జరుగదు. పిల్లలకు నిశ్చయం ఉంది - కొత్త ప్రపంచంలో దైవీ గుణాలు కల దేవతలే ఉంటారు. కావున ఇప్పుడు మనం కూడా గృహస్థ వ్యవహారంలో ఉంటూ దైవీ గుణాలను ధారణ చేయాలి. మొట్టమొదట కామంపై విజయాన్ని పొంది నిర్వికారులుగా అవ్వాలి. నిన్న ఈ దేవీ-దేవతల ఎదురుగా వెళ్ళి - మీరు సంపూర్ణ నిర్వికారులు, మేము వికారులము అని అనేవారు కూడా. స్వయాన్ని వికారులుగా భావించేవారు ఎందుకంటే వికారాలలోకి వెళ్ళేవారు. ఇప్పుడు తండ్రి అంటారు - మీరు కూడా ఈ విధముగా నిర్వికారులుగా అవ్వాలి. దైవీ గుణాలను ధారణ చేయాలి. కామము-క్రోధము మొదలైన ఈ వికారాలు ఒకవేళ ఉన్నట్లయితే దైవీ గుణాలు ఉన్నాయని అనరు. వికారాలలోకి వెళ్ళడము, క్రోధం చేయడము - ఇవి ఆసురీ గుణాలు. దేవతలలో లోభం ఉంటుందా? అక్కడ 5 వికారాలు ఉండవు. ఇది ఉన్నదే రావణ ప్రపంచము. త్రేతా మరియు ద్వాపరం యొక్క సంగమంలో రావణుడి జన్మ జరుగుతుంది. ఏ విధముగా ఇది పాత ప్రపంచము మరియు కొత్త ప్రపంచము యొక్క సంగమం కదా, అదే విధంగా అది కూడా సంగమము అవుతుంది. ఇప్పుడు రావణ రాజ్యంలో ఎంతో దుఃఖము ఉంది, రోగాలున్నాయి, దీనిని రావణ రాజ్యము అని అంటారు. రావణుడిని ప్రతి సంవత్సరము కాలుస్తారు. వామ మార్గంలోకి వెళ్ళడంతో వికారులుగా అవుతారు. ఇప్పుడు మీరు నిర్వికారులుగా అవ్వాలి. ఇక్కడే దైవీ గుణాలను ధారణ చేయాలి. ఎవరు ఎటువంటి కర్మలు చేస్తారో, అటువంటి ఫలాన్నే పొందుతారు. పిల్లల ద్వారా ఇప్పుడు ఎటువంటి వికర్మలు జరగకూడదు.

ఒకరు రాజా వికర్మాజీత్, ఇంకొకరు రాజా విక్రమ్. ఇప్పుడు ఉన్నదే విక్రమ శకము అనగా రావణ వికారుల శకము. దీనిని ఎవ్వరూ అర్థం చేసుకోరు. అలాగే కల్పం ఆయుష్షు గురించి కూడా ఎవ్వరికీ తెలియదు. నిజానికి వికర్మాజీతులుగా దేవతలు ఉంటారు. 5000 సంవత్సరాలలో 2500 సంవత్సరాలు రాజా విక్రమునికి సంబంధించింది, 2500 సంవత్సరాలు రాజా వికర్మాజీత్ కు సంబంధించింది. సగం విక్రమునికి సంబంధించింది. వారు ఇలా అంటారు కానీ వారికేమీ తెలియదు. మీరు అంటారు - వికర్మాజీత్ శకము ఒకటవ సంవత్సరం నుండి ప్రారంభమవుతుంది, మళ్ళీ 2500 సంవత్సరాల తర్వాత విక్రమ శకము ప్రారంభమవుతుంది. ఇప్పుడు విక్రమ శకము పూర్తవుతుంది, మళ్ళీ మీరు

విక్రమాజీత్ మహారాజా-మహారాణిగా అవుతున్నారు, ఎప్పుడైతే అలా తయారవుతారో అప్పుడిక విక్రమాజీత్ శకము ప్రారంభమవుతుంది. ఈ విషయాలన్నీ మీకే తెలుసు. బ్రహ్మను ఎందుకు కూర్చోబెట్టారని మిమ్మల్ని అడుగుతారు. అరే, మీకు వీరితో ఏం సంబంధం ఉంది. మనల్ని చదివించేవారు వీరేమీ కాదు. మనమైతే శివబాబా నుండి చదువుకుంటాము. వీరు కూడా వారి నుండే చదువుకుంటారు. చదివించేవారైతే జ్ఞానసాగరుడు, వారు విచిత్రుడు, వారికి చిత్రము అనగా శరీరము ఉండదు. వారిని నిరాకారుడు అని అంటారు. అక్కడ అన్నీ నిరాకారీ ఆత్మలే ఉంటాయి. మళ్ళీ ఇక్కడకు వచ్చి సాకారీగా అవుతారు. పరమపిత పరమాత్మను అందరూ స్మృతి చేస్తారు, వారు ఆత్మలకు తండ్రి. లౌకిక తండ్రికి పరమ అన్న పదమును ఉపయోగించరు. ఇది అర్థం చేసుకోవాల్సిన విషయం కదా. స్కూల్ లోని విద్యార్థులు చదువు పట్ల అటెన్షన్ పెడతారు. ఎవరైనా పదవిని పొందితే, బ్యారిస్టర్ మొదలైనవారిగా అయితే ఇక చదువు ఆగిపోతుంది. బ్యారిస్టరుగా అయి మళ్ళీ ఏమైనా చదువుతారా. అలా కాదు, చదువు పూర్తి అయిపోతుంది. మీరు కూడా దేవతలుగా అయ్యాక ఇక మీకు చదువు యొక్క అవసరం ఉండదు. 2500 సంవత్సరాలు దేవతల రాజ్యం నడుస్తుంది. ఈ విషయాలు పిల్లలైన మీకే తెలుసు, మీరు మళ్ళీ ఇతరులకు అర్థం చేయించవలసి ఉంటుంది. ఈ ఆలోచన కూడా ఉండాలి, చదివించకపోతే టీచరు ఎలా అయినట్లు! మీరందరూ టీచర్లు, మీరు టీచరు యొక్క పిల్లలు కదా కావున మీరు కూడా టీచరుగానే అవ్వాలి. మరి చదివించేందుకు ఎంతమంది టీచర్లు కావాలి? ఏ విధముగా తండ్రి, టీచరు, సద్గురువు ఉన్నారో, అదే విధంగా మీరు కూడా టీచర్లు. సద్గురువు పిల్లలైన మీరు సద్గురువులు. వారేమీ సద్గురువు కారు. వారు గురువు యొక్క పిల్లలు గురువులు. సత్యము అనగా సత్యము. సత్యఖండము అని కూడా భారత్ నే అనడం జరిగేది, ఇది అసత్య ఖండము. సత్య ఖండాన్ని బాబాయే స్థాపన చేస్తారు, వారు సత్యమైన సాయి బాబా. ఎప్పుడైతే సత్యమైన తండ్రి వస్తారో, అప్పుడు అసత్యమైనవారు కూడా ఎంతోమంది వెలువడుతారు. గాయనము కూడా ఉంది కదా - నావ ఊగుతుంది, తుఫానులు వస్తాయి, కానీ మునిగిపోదు అని. పిల్లలకు అర్థం చేయించడం జరుగుతుంది - మాయా తుఫానులు ఎన్నో వస్తాయి. వాటికి భయపడకూడదు. మాయ తుఫానులు వస్తాయి అని సన్యాసులు మీకు ఈ విధంగా ఎప్పుడూ చెప్పరు. నావను తీరానికి ఎక్కడికి తీసుకువెళ్తారో వారికి తెలియనే తెలియదు.

పిల్లలైన మీకు తెలుసు - భక్తి ద్వారా సద్గతి లభించదు. కిందకు దిగజారుతూనే ఉంటారు. భగవంతుడు వచ్చి భక్తులకు భక్తి ఫలాన్ని ఇస్తారు, భక్తినైతే తప్పకుండా చేయాలి అని అంటారు. అచ్ఛా, భగవంతుడు వచ్చి భక్తి ఫలాన్ని ఏమిస్తారు? తప్పకుండా సద్గతినిస్తారు. వారు అలా అంటారు కానీ ఎప్పుడు మరియు ఎలా ఇస్తారు అన్నది తెలియదు. మీరు ఎవరినైనా అడిగితే, ఇదైతే అనాదిగా నడుస్తూ వస్తుంది, తరతరాలుగా కొనసాగుతుందని అంటారు. రావణుడిని ఎప్పటి నుండి కాల్చడం మొదలుపెట్టారు? తరతరాలుగా అని అంటారు. మీరు అర్థం చేయిస్తే, వీరి జ్ఞానమేదో కొత్తగా ఉంది అని అంటారు. ఎవరైతే కల్ప క్రితం అర్థం చేసుకున్నారో, వారు వెంటనే అర్థం చేసుకుంటారు. బ్రహ్మ యొక్క విషయాన్నే వదిలేయండి. శివబాబా జన్మ అయితే జరిగింది కదా, దానిని శివరాత్రి అని కూడా అంటారు. తండ్రి అర్థం చేయిస్తారు - నా జన్మ దివ్యమైనది మరియు అలౌకికమైనది. ప్రాకృతిక మనుష్యుల వలె జన్మ జరగదు ఎందుకంటే వారందరూ గర్భం ద్వారా జన్మ తీసుకుంటారు, శరీరధారులుగా అవుతారు. నేనైతే గర్భములోకి ప్రవేశించను. ఈ జ్ఞానాన్ని పరమపిత పరమాత్మ, జ్ఞాన సాగరుడు తప్ప ఇంకెవ్వరూ ఇవ్వలేరు. జ్ఞాన సాగరుడు అని మనుష్యులెవ్వరినీ అనడం జరగదు. ఈ మహిమ నిరాకారునికే వర్తిస్తుంది. నిరాకార తండ్రి ఆత్మలను చదివిస్తారు, అర్థం చేయిస్తారు. పిల్లలైన మీరు ఈ రావణ రాజ్యములో పాత్రను అభినయిస్తూ-అభినయిస్తూ దేహాభిమానులుగా అయ్యారు. ఆత్మ అన్నీ చేస్తుంది అన్న ఈ జ్ఞానము ఎగిరిపోయింది. ఇవైతే ఇంద్రియాలు కదా. నేను ఆత్మను, వీటి ద్వారా కావాలనుకుంటే కర్మలు చేయిస్తాను లేకపోతే చేయించను. నిరాకారీ ప్రపంచంలోనైతే శరీర రహితముగా కూర్చొని ఉంటారు. ఇప్పుడు మీరు మీ ఇంటిని కూడా తెలుసుకున్నారు. వారు మళ్ళీ ఇంటిని ఈశ్వరునిగా భావిస్తారు. వారు బ్రహ్మ జ్ఞానులు, తత్వ జ్ఞానులు కదా. బ్రహ్మములో లీనమైపోతాము అని అంటారు. బ్రహ్మములో నివసిస్తాము అని ఒకవేళ అంటే ఈశ్వరుడు వేరైపోయినట్లు. వారైతే బ్రహ్మమునే ఈశ్వరుడు అని అనేస్తారు. ఇది కూడా డ్రామాలో రచించబడి ఉంది. తండ్రిని కూడా మర్చిపోతారు. ఏ తండ్రి అయితే విశ్వానికి యజమానులుగా తయారుచేస్తారో, వారినైతే స్మృతి చేయాలి కదా ఎందుకంటే వారే స్వర్గాన్ని తయారుచేసేవారు. ఇప్పుడు మీరు పురుషోత్తమ సంగమయుగీ బ్రాహ్మణులు. మీరు ఉత్తమ పురుషులుగా అవుతారు. కనిష్ట పురుషులు ఉత్తమ పురుషుల ముందు తలవంచి నమస్కరిస్తారు. దేవతల మందిరాలకు వెళ్ళి ఎంతగా మహిమను గానం చేస్తారు. మనమే మళ్ళీ దేవతలుగా అవుతామని ఇప్పుడు మీకు తెలుసు. ఇదైతే చాలా సాధారణమైన విషయము. విరాట రూపం గురించి కూడా తెలియజేసారు. విరాట చక్రము ఉంది కదా. వారైతే కేవలం బ్రాహ్మణ, దేవత, క్షత్రియ... అని గానం చేస్తారు. లక్ష్మీ-నారాయణులు మొదలైనవారి చిత్రాలైతే ఉన్నాయి కదా. తండ్రి వచ్చి అందరినీ సరిదిద్దుతారు. మిమ్మల్ని కూడా సరిదిద్దుతున్నారు ఎందుకంటే భక్తి

మార్గములో జన్మ-జన్మాంతరాలు మీరు ఏదైతే చేస్తూ వచ్చారో అది తప్పు, అందుకే మీరు తమోప్రధానంగా అయ్యారు. ఇప్పుడు ఇది ఉన్నదే అధర్మయుక్తమైన ప్రపంచము. ఇందులో దుఃఖమే దుఃఖము ఉంది ఎందుకంటే ఇది రావణ రాజ్యము, అందరూ వికారులుగా ఉన్నారు. రావణ రాజ్యము అధర్మయుక్తమైనది, రామ రాజ్యము ధర్మయుక్తమైనది. ఇది కలియుగము, అది సత్యయుగము. ఇది అర్థం చేసుకోవలసిన విషయం కదా. వీరు శాస్త్రాలను ఉపయోగించడం ఎప్పుడైనా చూసారా. స్వయానికి సంబంధించిన జ్ఞానాన్ని కూడా ఇచ్చారు, రచన గురించి కూడా వివరణ ఇచ్చారు. ఎవరైతే చదివి ఇతరులకు వినిపిస్తారో, వారి బుద్ధిలోనే శాస్త్రాలుంటాయి. సర్వుల సుఖ దాత శివబాబా ఒక్కరే. వారే ఉన్నతోన్నతమైన తండ్రి, వారిని పరమపిత పరమాత్మ అని అంటారు. అనంతమైన తండ్రి తప్పకుండా అనంతమైన వారసత్వాన్ని ఇస్తారు. 5000 సంవత్సరాల క్రితం మీరు స్వర్గవాసులుగా ఉండేవారు, ఇప్పుడు నరకవాసులుగా ఉన్నారు. ఈ రావణ రాజ్యములో కూడా రాజులు, మహారాజులు ఉంటారు. వారు చాలా షావుకార్లు, వీరు తక్కువ షావుకార్లు. వారినేమీ సూర్యవంశీయులు-చంద్రవంశీయులు అని అనరు. ఇందులో షావుకార్లకు మహారాజా అన్న టైటిల్ లభిస్తుంది. తక్కువ షావుకార్లకు రాజు అన్న టైటిల్ లభిస్తుంది. ఇప్పుడు ఉన్నదే ప్రజలపై ప్రజల రాజ్యము. నాథుడు అన్నవారు ఎవరూ లేరు. రాజును ప్రజలు అన్నదాతగా భావించేవారు. ఇప్పుడైతే వారు కూడా వెళ్ళిపోయారు, ఇకపోతే ప్రజల పరిస్థితి ఎలా ఉందో చూడండి! గొడవలు-కొట్లాటలు మొదలైనవి ఎన్ని ఉన్నాయి. ఇప్పుడు మీ బుద్ధిలో ఆది నుండి అంతిమం వరకు మొత్తం జ్ఞానమంతా ఉంది. రచయిత అయిన తండ్రి ఇప్పుడు ప్రాక్టికల్ గా ఉన్నారు, మళ్ళీ భక్తి మార్గములో వారి కథ తయారవుతుంది. ఇప్పుడు మీరు కూడా ప్రాక్టికల్ గా ఉన్నారు. అర్ధకల్పం మీరు రాజ్యము చేస్తారు, మళ్ళీ తర్వాత అది కథగా తయారవుతుంది. చిత్రాలైతే ఉంటాయి. వీరు ఎప్పుడు రాజ్యము చేసేవారు? అని ఎవరినైనా అడిగితే లక్షల సంవత్సరాలు అని అనేస్తారు. సన్యాసులు నివృత్తి మార్గానికి చెందినవారు, మీరు పవిత్ర గృహస్థ ఆశ్రమానికి చెందినవారు. మళ్ళీ అపవిత్ర గృహస్థ ఆశ్రమంలోకి వెళ్ళాల్సి ఉంటుంది. స్వర్గ సుఖాల గురించి ఎవ్వరికీ తెలియదు. నివృత్తి మార్గం వారు ఎప్పుడూ ప్రవృత్తి మార్గాన్ని నేర్పించలేరు. ఇంతకుముందు అడవులలో ఉండేవారు, వారిలో శక్తి ఉండేది. అడవులలోకే వారికి భోజనాన్ని అందించేవారు, ఇప్పుడు ఆ శక్తి లేదు. ఏ విధంగా మీలో కూడా అక్కడ రాజ్యం చేసే శక్తి ఉండేది, అది ఇప్పుడు ఎక్కడ ఉంది. మీరైతే వారే కదా. ఇప్పుడు ఆ శక్తి లేదు. భారతవాసుల అసలైన ధర్మం ఏదైతే ఉందో, అది ఇప్పుడు లేదు. అధర్మముగా అయిపోయింది. తండ్రి అంటారు - నేను వచ్చి ధర్మం యొక్క స్థాపన, అధర్మము యొక్క వినాశనాన్ని చేస్తాను. అధర్మంలో ఉన్నవారిని ధర్మంలోకి తీసుకొస్తాను. ఇకపోతే ఎవరైతే మిగులుతారో, వారు వినాశనమైపోతారు. అయినా, అందరికీ తండ్రి పరిచయాన్ని ఇవ్వండి అని తండ్రి పిల్లలకు అర్థం చేయిస్తారు. తండ్రినే దుఃఖహర్త సుఖకర్త అని అంటారు. ఎప్పుడైతే చాలా దుఃఖితులుగా అవుతారో, అప్పుడే తండ్రి వచ్చి సుఖమయంగా తయారుచేస్తారు. ఇది కూడా అనాదిగా తయారై-తయారుచేయబడిన ఆట. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ పురుషోత్తమ సంగమయుగంలో ఉత్తమ పురుషులుగా అయ్యేందుకు ఆత్మాభిమానులుగా అయ్యే పురుషార్థము చేయాలి. సత్యమైన తండ్రి లభించారు కావున ఎటువంటి అసత్యమైన, అధర్మయుక్తమైన పనులను చేయకూడదు.

2. మాయా తుఫానులకు భయపడకూడదు. సత్యమనే నావ కదులుతుంది, ఊగుతుంది కానీ మునగదు అన్నది సదా గుర్తుండాలి. సద్గురువు యొక్క పిల్లలు సద్గురువులుగా అయి అందరి నావను తీరానికి చేర్చాలి.

వరదానము:- సహజ యోగం యొక్క సాధన ద్వారా సాధనాలపై విజయాన్ని ప్రాప్తి చేసుకునే ప్రయోగీ ఆత్మా భవ

సాధనాలు ఉంటూ, సాధనాలను ఉపయోగిస్తూ యోగ స్థితి విచలితం అవ్వకూడదు. యోగీగా అయి ప్రయోగం చేయడము, దీనినే అతీతము అని అంటారు. ఉంటూ కూడా నిమిత్త మాత్రము, అనాసక్త రూపంతో ఉపయోగించండి. ఒకవేళ కోరిక ఉన్నట్లయితే, ఆ కోరిక మంచిగా అవ్వనివ్వదు. శ్రమించడంలోనే సమయం గడిచిపోతుంది. ఆ సమయంలో మీరు సాధనలో ఉండేందుకు ప్రయత్నిస్తారు మరియు సాధనాలు తమవైపుకు ఆకర్షిస్తూ ఉంటాయి అందుకే ప్రయోగీ ఆత్మగా అయి సహజయోగం యొక్క సాధన ద్వారా సాధనాలపై అనగా ప్రకృతిపై విజయీగా అవ్వండి.

స్లోగన్:- స్వయం సంతుష్టంగా ఉంటూ, అందరినీ సంతుష్టం చేయడమే సంతుష్టమణిగా అవ్వడము.